ఆడా మగా
కలిసిచేసిన తప్పుకు
సమాజం స్త్రీనే
తప్పుపట్టడానికి
కారణం?

# ప్రశ్న




తలుపు తడుతోన్న శబ్దం అంతకంతకు ఎక్కువ కాసాగింది. నిద్ర మత్తులో ఉన్న నిరంజన్‌రావు జోగుకుంటూ వెళ్ళి తలుపు తెరిచాడు. ఎదురుగా!... ఆశ్చర్యంతో మూర్ఛ పోయినంత పనయ్యింది అతనికి! మంత్రించినట్లుగా ఒకింతసేపు ఆవైపే రెప్పవేయకుండా చూశాడు. సందేహం లేదు! ఆమే! .... నిజంగా ఆమే!....

"లోపలికి రండి శోభాగారు!" ముందుకు కదిలాడు నిరంజన్‌రావు.

"ఇంత సేపటికయినా లోనికి రమ్మన్నావు. అదృష్టవంతురాలివి".

"ఆ మాట నేను అనాలి శోభా! నీ చూపుల తూపులు... నీ నవ్వుల పువ్వులు... నా మనసుని సున్నితంగా... సుతిమెత్తగా తాకి... తీయని అలజడులు ఎన్ని రోజుల నుండి రేపుతున్నాయో... నీకై తపిస్తూ ఎంతగా అల్లల్లాడిపోయానో... నీ సుతిమెత్తని వేళ్ళు అలా... అలా... టైప్‌రైటర్ మీద అల్లిబిల్లిగా కదలాడుతూ ఉంటే... నా హృదయాన్నే గిలిగింతలు పెడుతున్న అనుభూతిని పొంది... శోభా! నాకెందుకీ క్షోభ... అని ఎన్నిసార్లు నా మనసు మూగగా రోదించిందో నీకేమి తెలుసు!...

"ఇంటికి వచ్చిన అతిథిని నిల్చోబెట్టి మాట్లాడకుండా ఏదో ఆలోచనలో పడినట్లున్నారు" అన్న శోభ మాటలతో ఉలిక్కి పడి...

"సారీ!... టైపిస్టు గారు! మీ హఠాత్ ఆగమనం నన్ను ఆశ్చర్యంలో ముంచి నోట మాట రాకుండా చేసింది అలా కూర్చోండి" ఎదురుగా ఉన్న కుర్చీని చూపించాడు.



ధరావు గారిని చూడండి! ఎలా మా
ంతారో! కబుర్లాడుకునేందుకు బోలెడ
పిక్స్ ఉన్నాయిగా!''
టే కబుర్లు చెప్పుకుంటూ

కూర్చుని పోదామని వచ్చానా నేను! ఒక ముఖ్యమయిన పని మీద వచ్చాను నేను. అదేమిటో చెప్పుకోండి చూద్దాము!'' కాళ్లు ముందుకు చాచి కుర్చీలో వెనక్కి వాలింది. ఆమె మాటలు అతన్ని కవ్విస్తున్నట్లుగా ఉన్నాయి.

'ఎదురుగా తను కోరుకున్న రసగువ్వలాంటి పురువాల రెమ్మ... వగలుపోతూ... వయ్యారాలు ఒలక బోస్తూ... రసరమ్య గీతాలు ఆలపించేందుకు రా!... రమ్మన్నట్టుగా. మధురమయిన ఈ రేయిని మరపురాని అనుభవాలతో పునీతం చేద్దాం!... త్వరగా నా చెంతకు చేరి.. నీ వెచ్చని కౌగిట బంధించమన్నట్లుగా ఉంది ఆమె మాట తీరు!... ఇక తనదే ఆలస్యం... కోరి... కోరి చెంతకు చేరిన చెలియకు తగిన రీతిలో మర్యాదలు చేసి పంపడం నా ధర్మం...' అనుకుంటూ

''శోభా! ఇలారా!'' కళ్లతోనే ఆమెకు సైగ చేశాడు నిరంజన్‌రావు.

''రమ్మనగానే వస్తానా ఏమిటి?'' కళ్లను చిలిపిగా కదిపింది. నా అందాల రాణీ!... నా తలపుల విరిబోణీ!... అంటూ స్టయిల్‌గా ఆమె చేతినందుకున్నాడు నిరంజన్‌రావ్. అంతే! కరంట్ షాక్ తగిలినట్లుగా... అతని నరనరాల్లో విద్యుత్ ప్రకంపనల్లాంటి కదలికలు... ఆమె నడుము మీది సన్నని మడత భాగంలో సున్నితంగా నొక్కి వదిలి... అక్కడి నుండి మెల్లిగా... పైకి... పైపైకి ఎత్తు పల్లాలను వెతుక్కుంటూ అతని చేతులు కదలసాగాయి... ఆమె సున్నిత భాగాలన్నింటేని అతడు సుతారంగా నొక్కి వదులుతూ ఉంటే... పరవశంతో కళ్లు మూసుకొంది ఆమె!

''శోభా! ఎన్నాళ్లకు నన్ను కనికరించి... నా కోరిక తీరుస్తున్నావు!'' అంటూ ప్రక్కకు దొర్లిన నిరంజన్‌రావు ఒక్కసారిగా మంచం మీద నుండి క్రిందపడ్డాడు. అంతే! మెలకువ వచ్చేసింది అతనికి! ఎదురుగా ఎవ్వరూ లేరు! గదిలోని జీరో వోల్టు బల్బు మసగ్గా వెల్గుతోంది!... తన కర్తవ్యాన్ని తను నిర్వహిస్తోన్నట్లుగా అదే పనిగా తిరుగుతోంది సీలింగ్ ఫ్యాన్! గదిలో ఒంటరిగా తనొక్కడే!

''అయితే ఇది కలన్న మాట! వాస్తవానికి ఎంత దగ్గరగా ఉంది!'' శోభా... శోభా... నిజంగా తనకు అందని ద్రాక్ష పండే అయ్యింది. అర్ధరాత్రి వేళ నిద్రాభంగం చేసిన ఆమెను కసిదీరా తిట్టుకొని తిరిగి నిద్ర కుప్రకమించాడు నిరంజన్‌రావు.

* * *

సరిగ్గా పదిగంటల పది నిమిషాలకు ఆఫీసులో అడుగుపెట్టాడు నిరంజన్‌రావు. నీటుగా ముస్తాబై చేసుకున్న టక్‌ను
సర్దుకుని అటువయపు చూశాడు
రావుతో ఏదో మాట్లాడుతూ
శోభ.

''శోభ!... కా
ఈ మన్మథగా
అయి రాక
మాట్లా
కో
కొ

వీడి రాక నా పాలిట శాపమయ్యింది. సూదంటు రాయిలా ఈ మన్మథగాడు ఆమెను ఇట్టే ఆకట్టుకున్నాడు... ఆకట్టుకోవడం ఏమిటి అంతా అయ్యిందనిపించాడు. అదృష్టవంతుడు! కాకపోతే మరేటిమి? మొదటి నుండి ఆశపడి... ఆరాటపడిన వాన్ని నేను. మధ్యలో ప్రవేశించి ఫలితాన్ని అందుకున్న వాడు అతను. వీడు నాకు పోటీగా తయారయ్యి అందుబాటులో ఉన్న అందాన్ని డేగలా తన్నుకుపోయాడు. ఇప్పుడు నేను చేసేదేముంది? వాళ్లిరువురూ ఇష్టపడ్డారు. గుట్టుగా వ్యవహారం నడిపించుకుంటున్నారు. కాని... ఈ చేదు నిజాన్నే నా మనసు అంగీకరించడం లేదే? ఏం చేయాలి? ఏదో ఒకటి చేస్తే గాని మనసు శాంతించదు. ఇది చాలదన్నట్లు రాత్రి కలలోకి వచ్చి మరీ కవ్వించిపోయింది.

బంగారం లాంటి విద్యను పాడుచేసి నా నడ్డి విరిచి నవ్వుతూ వెళ్లింది. ఏదీ ఏమయినా ఈ మన్మథగాడు అదృష్టవంతుడు!

ఏరికోరి ఆ వగలాడి శోభ వాడిని ఎంచుకుంది.


"అదృష్టవంతుడా! పిండాకూడా!... ఆమె దగ్గర ఏముందని?... చంద్రబింబం లాంటి ఓ అందమయిన మొమా!... కలువరేకుల్లాంటి కళ్లా?... తుమ్మెదల్లాంటి పిరుదులు తాకే పొడవయిన కేశ సంపదా?.. . దొండపండు లాంటి పెదవులా?... లేత తమలపాకుల్లాంటి చెక్కిల్లా?... ఏమున్నాయి ఆ శోభలో? మత్తగజంలా క్రిందికి మీదకి ఒకే మాదిరిగా ఉంటుంది. అటువంటి మగువకోసం నేను వెంపర్లాడటమేమిటి?"

"అందని ద్రాక్ష పళ్లు పుల్లన!" ఉలిక్కిపడ్డట్లుగా చుట్టూ కలియజూశాడు నిరంజన్ రావు. అతని అంతరాత్మ గేలి చేస్తూ అదే పనిగా నవ్వుతోంది.

"ఆత్మవంచన చేసికోకు! లేకపోతే ఆవిడ నీకు కలలో రావడం ఏమిటి?"

"ఆమెను నేనేమి కోరుకోలేదే?"

"నీ మనసు లోపలి పొరల్లో...



ఆమె పట్ల నీకు కోరికగా లేదూ?''

''ఆ... అవును... ఉ.... ఉంది, ఉంటే?''

''అందుకే అంటున్నాను 'అందని ద్రాక్ష పళ్ళ పుల్లన' అని'' తిరిగి అదే నవ్వు.

''అబ్బా! నన్ను ఇంకా విసిగించకు!''

''సార్'' అన్న పోచాలు పిలుపుతో ఈ లోకంలోకి వచ్చి పడ్డాడు నిరంజన్‌రావ్.

''అయ్యగారు ఈ స్టేటుమెంటు తయారుచేయమన్నారు'' అంటూ అతని ముందు ఫైలు ఉంచి వెళ్ళాడు అతను.

ఫైలు తెరచి పనికి ఉపక్రమించాడు నిరంజన్‌రావ్.

''ఎక్స్‌క్యూజ్ మీ!'' ఈ స్టేట్‌మెంటుకు సంబంధించిన ప్రింటెడ్ ప్రొఫార్మా మీదగ్గర ఉందేమో కాస్త చూసి చెబుతారా?'' అంటోన్న జూనియర్ అసిస్టెంట్ రమణి వయసు వేదాంతిలా చూస్తూ ఓ నవ్వు నవ్వాడు నిరంజన్‌రావు.

''ఏమిటిసార్! అలా నవ్వుతారు!'' అంటూ టేబుల్‌పై ఉన్న ఫైళ్ళలో కెలకసాగింది.

''నవ్వకుంటే ఏమి చేయమంటారు చెప్పండి! ప్రింటెడ్ ప్రొఫార్మాస్ అయిపోయి ఎంతకాలమయ్యిందో మీకు తెలుసుకదా! అవసరం అయినపుడల్లా టైప్ చేయించుకుంటున్నాం కదా! తెలిసి తెలిసి అలా అడుగుతారెందుకు చెప్పండీ?''

''ఏమయినా ఒకటి... అర... మీ అల్మారాలో ఉన్నాయేమోనని...''

''అయినా మీ స్టేట్‌మెంట్స్‌కి సంబంధించిన ప్రొఫార్మాస్ నా దగ్గర ఎందుకుంటాయి చెప్పండి?''

''ఇది వరకు నా పాయింట్ కూడా మీరే డీల్ చేసే వారు కదా! అందుకని...''

''లేవు అని అంటున్నాను... నా మాట నమ్మరా ఏమిటి? ఇంతసేపు నాతో వాదించే కంటే మీ ఫ్రెండ్ శోభగారి చేత టైప్ చేయించుకుంటే ఈసరికి పని పూర్తయ్యేది కదా!''

''ఆ... ఏం ఫ్రెండ్ లెండి...!'' ఒక్కసారిగా ఉలిక్కిపడిన నిరంజన్‌రావు.

''ఏమన్నారూ?... ఏం ఫ్రెండా! నిన్న మొన్నటిదాకా సినిమాలకని, షికార్లకని చెట్టాపట్టాలేసుకుని తిరిగారు! ఇంతలోనే ఏమయ్యిందండీ?''

''ఏదో లెండి...''

''ఇదేమిటండీ! సగంలో చెప్పడం ఆపేస్తే నేనేమయిపోను?''

''మీరు ఏమి కారు! ఏదో అయి ఎక్కడికో వెళ్లారు... ఇలాగే ఇక్కడే చూస్తుని ఉంటారు... సరేనా...'' అంటూ నవ్వుతూ వయ్యారంగా టైపిస్ట్ శోభ దగ్గరకి వెళుతోన్న రమణిని చూస్తోన్న అతని మనసులో అప్రయత్నంగా ఆరోజున జరిగిన సంఘటన మెదిలింది.

** ** **

ఆ రోజు ఆదివారం. నిరంజన్‌రావుకి మన్మధరావుతో ఏ క్షణంలో స్నేహం కుదిరిందో కాని చాలా సన్నిహితత్వమే ఏర్పడింది. 'ఏరా!' అంటే 'ఏరా'! అనుకునేంత చనువుగా అల్లుకుపోయింది ఆ స్నేహలత. మన్మధ ఫ్యామిలీ పుట్టింటికి వెళ్లడంతో ఆ ఆదివారం తన ఇంటికి

భోజనానికి తీసుకువెళ్దామని అతని ఇంటికి బయలు దేరాడు నిరంజన్‌రావు. మూడు పోర్షన్ల ఇల్లు అది. ఉదయం పదిగంటలు కావస్తోంది. టి.వి. ప్రోగ్రామ్ చూస్తూ ఎవరి పోర్షన్లలో వారు ఉన్నారు. మన్మధరావు వాటాలో నుండి ఏవో మాటలు వినవస్తున్నాయి.

"ఫ్యామిలీ ఊళ్లో లేరు. ఈ సమయంలో ఇంట్లో ఎవరుంటారబ్బా! తలుపులు వేసే ఉన్నాయి! బహుశా శోభే అయి ఉంటుంది. ఫ్యామిలీ ఫ్రెండ్ కదా! డైరెక్టుగా ఇంట్లోకే వస్తుంది. దొంగ దొరికింది. ఈ రోజు తప్పక దొరికిపోతుంది... ఎలా నాదారికి రాదో చూస్తాను" అనుకుంటూ లోపలికి చూసే ప్రయత్నం చేశాడు నిరంజన్‌రావు. అతని అదృష్టం కొద్దీ కిటికీని పూర్తిగా మూయడం మరిచాడు మన్మధరావు. పిల్లిలా అడుగులో అడుగువేసికుంటూ కిటికీని సమీపించి లోనికి చూశాడు. అంతే!... షాక్ తగిలిన వాడిలా బిగుసుకుపోయాడు... తను ఊహించింది ఒకటి!... ఇక్కడ జరుగుతున్నది మరొకటి.... మన్మధరావు కౌగిలిలో గువ్వలా ఇమిడిపోతోంది రమణి!... ఎంత అమాయికంగా... ఏమి తెలియనట్లుగా... పసిపిల్లలా ప్రవర్తించే... పసిడి మొగ్గలాంటి పరువాల రెమ్మ!... ఆమె వంటి మీది చీరను మెల్లగా లాగేస్తున్నాడు మన్మధరావు.

"మన్మధరావ్! నువ్వెంత అదృష్టవంతుడివిరా! ఏరి కోరి నిన్ను వలచి... వలపింప చేసుకుంటున్నారు ఈ భామలు... ఏ జన్మలో ఏ పుణ్యం చేసుకున్నావో!..." నిరంజన్‌రావు మనసు తీయని బాధతో మూల్గింది.

మత్తుకే మత్తెక్కించే విధంగా ఉన్న ఆమె పరువాలను ఒక్కొక్కటిగా జుర్రుకుంటున్నాడు అతను. లేత జామపళ్లలాంటి ఆమె చెక్కిళ్లను పంటితో సుతారంగా నొక్కి వదులుతూ ఉంటే... తమకంతో అతని ఎద భాగాన్ని ముద్దులతో

## తప్పు!



చావు బతుకుల్లో వున్న భార్య భర్తతో అంది.

"మీరు మళ్ళీ పెళ్ళి చేసుకోనని మాట ఇవ్వండి నాకు!"

"జీవితంలో రెండుసార్లు ఆ తప్పు చేశాను. బుద్దొచ్చింది... మళ్ళీ అలాంటి తప్పు చేయను...!

".......!?"

–సాయిగంగాధర్ చామర్తి (విజయవాడ)

ముంచెత్తుతోంది ఆమె!... వారిరువురి మధ్య గాలి కూడా సోకడం లేదు. దానికి కూడా భయమేసింది కాబోలు... వారు విడిచే వేడి నిట్టూర్పుల వేడిలో మాడిపోతానని! ఆమెలో మరింత ఉద్రేకాన్ని కల్గిస్తున్నాడు అతను... తీగలా పెనవేసుకుపోతోంది ఆమె. జీవితంలో ముందెన్నడూ ఎరుగని తీయని అనుభవాన్ని అందుకొంటోంది ఆమె. ఇంకేదో... ఇంకెక్కడికో దూర దూరతీరాలకు చేరాలని... ఆ అనుభవపు ఆవలి తీరం త్వరత్వరగా చేరాలని ఆత్రుత పడుతోంది ఆమె. ఇక రతీ తాపం... రతీ మైకం... నేను భరించలేను అన్నట్లుగా తమకంతో ఒక్కసారిగా అతన్ని బలంగా తనమీదకు లాక్కుంది రమణి. ఆపైన మాటలేక ప్రక్కకు తప్పుకున్నాడు నిరంజన్‌రావు.

** ** **

ఆ రోజు శనివారం. రేపు సెలవు దినం కదా అని రేపటి కార్యక్రమాలను గురించి ప్లాన్ వేసుకుంటూ పని అంతగా లేకపోవడంతో కబుర్లలో పడ్డారు ఆఫీసు స్టాఫ్ అంతా! ఏదో డాక్యుమెంటును టైపు చేస్తోంది శోభ.

పేపర్ చదువుతూ కూర్చుంది రమణి. హెడ్‌క్లర్క్ ఏకాంబరంగారు అకౌంట్స్ చూడటంలో నిమగ్నమయ్యాడు. రోజువారీ రొటీన్ వర్క్ తప్ప పెద్దగా పనేమి లేదు నిరంజన్‌రావుకి.

"ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఉన్నారు?" పలుకరించింది రమణి.

"ఏమీ లేదండీ!... ఏముంటుంది ఆలోచించేందుకు?"

"ఏదయినా కథ వ్రాసేందుకు ప్లాన్ చేస్తున్నారా?"

"ఆ... ఏం కథలు వ్రాస్తానులెండి..."

"ఎందుకంటి ఇంతలోనే అంత నిర్లిప్తత. .. ఈ మధ్యన్నే కదా మీ కథలు రెండు వరుసగా పబ్లిష్ అయ్యాయి?"

"కళ్లముందే కథలు కదలాడుతూ ఉంటే కథ వ్రాసేందుకు ప్రత్యేకంగా ప్లాన్ వేసి కోవడం ఎందుకు చెప్పండి!"

"ఎలాంటి కథలు కదలాడుతున్నాయో మీ కళ్లముందు! కాస్త నాకు కూడా చెప్పకూడదూ!"

"అమ్మో! ఎంత నంగనాచిలా మాట్లాడుతోంది. ఎంత ధైర్యం... ఎంత ధైర్యం... నేను వదిలిన మాటకు తడబడి తడుముకుంటుందేమోనను కుంటే... నాకే ఎదురు కథలు చెప్పాలని చూస్తోంది. తల్లీ... ఈ వయసులోనే నీకు ఇంత ధైర్యం... ఇంత తెగువ... ఉంటే ఇకముందు ముందు ఎన్ని ఘనకార్యాలు చేస్తావో తల్లీ! ఈ రోజు మన్మధరావు.. రేపు రామారావు... ఎల్లుండి శ్యామలరావు... అమ్మో... అమ్మో..." మనసులోనే అనుకుంటూ "మీకు చెప్పే కథలు కావులెండి" అన్నాడు.

"అయితే చెప్పవద్దులెండి!.... అందునా మాకు ఎందుకు చెబుతారు లెండి. చెప్పేవాళ్ళకే చెబుతారు.

"అమ్మో! మధ్యలో ఇదొకటా తల్లీ! అసలు నేనే పిచ్చివాన్ని... అందుకే మీరు నన్ను ఇలా ఆట పట్టిస్తున్నారు. రంగంలోకి దిగక నేనే తప్పు పనిచేశాను. మన్మధా! నిజంగా నీవురా కళాకారుడివి.

రెండు పూవులకు ఒకే మాలివి!'' స్వగతం లో అనుకుంటూ.

''నన్నెందుకు ఇబ్బంది పెడుతారు! కాస్త నన్ను వదిలేస్తే సంతోషిస్తాను''.

ఏమనుకుందో ఏమోగాని తిరిగి పేపర్ లో తల దూర్చింది రమణి. ఓ ఐదు నిమిషాలు గడిశాయో లేదో శోభ రమణి దగ్గరికి వచ్చింది. సూపర్‌వైజర్‌గారి అనుమతి తీసికొని కాఫీకోసం క్యాంటిన్ వైపు వెళ్లారు స్నేహితు రాండ్లిరువురు. హెడ్‌క్లర్క్ ఏకాంబరంగారు నిరంజన్‌రావు లిద్దరే మిగిలిపోయారు ఆ సెక్షనులో!

''ఏమిటోనండీ ఏకాంబరంగారు! రోజు రోజుకీ మానవతా విలువలు తగ్గిపోతున్నాయా అనిపిస్తోంది నాకు...''

''ఆ ఏమిటి? ఏమన్నారు!''

''రోజు రోజుకి మానవతా విలువలు తగ్గిపోతున్నాయి అంటున్నాను''.

''అలా అని ఇప్పుడు గుర్తిస్తున్నారా మీరు. ఇంకా కొన్ని రోజులు పోతే అవి మచ్చుకయినా కానరావు. చూస్తూ ఉండండి! అది సరే ఒక్కసారిగా 'మానవతా' అనే బరువయిన పదాన్ని వాడుతున్నారు? మానవతను సబ్జెక్టుగా తీసికొని ఏదయినా కథ వ్రాద్దామనుకుంటున్నారా?''

''ఏం కథలు వ్రాస్తాను లెండి! కళ్లముందే కథలు కదలాడుతూ ఉంటే!''

''ఏమిటండోయ్ విశేషం. ఏదో బరువయిన విషయమే ఉన్నట్లుంది. అడగడం మరిచాను...

''మీ ఫ్రెండు మన్మధరావుగారు రెండు మూడు రోజుల నుండి ఆఫీసుకి రావడం లేదు ఏదయినా ఊరు వెళ్లాడా?''

''అవునండీ! హైద్రాబాద్‌లో తను కొన్న ఫ్లాట్ రిజిస్ట్రేషన్ గురించి వెళ్లాడు''.

''సిటీలో ఫ్లాట్ కొనడం అంటే మాటలా?'' ముగ్గురు పిల్లలు వాళ్ల చదువులు... ఖర్చులు... తన ఒక్కడి సంపాదనతో ఎలా వెసులుబాటు అవుతుందంటావ్రా?''

## జంతువుల రాగాలు



ప్రకృతి నుండే అన్నీ పుట్టాయి. సప్తస్వరాలూ ఆ విధంగానే ఆరంభమయ్యాయి. 'స' అన్నది నెమలి అరుపులాగ ఉంటుంది. 'రి' ఎద్దు అరుపులాగ వినిపిస్తే 'మ' అన్నది కొంగ అరుపులాగ ఉంటుంది.

'ప' అన్నది కోకిల కూతలాగ వినిపిస్తే 'ద' అన్నది గుర్రం సకిలింపులాగ ఉంటుంది. 'ని' అన్నది ఏనుగు అరుపులాగ వినిపిస్తుంది.

– శారవి.

"వాళ్ల అత్తగారు మాంచి సౌండ్ పార్టీ లెండి."

"నిజంగా నువ్వెంత అమాయకుడివయ్యా? ఏదయినా ఊహించి వ్రాయమంటే చాలు పేజీలకు పేజీలు వ్రాస్తావు! వాస్తవంలో జరిగే విషయాలను గురించి అసలే పట్టించుకోవు. ఏం కళాకారుడివో ఏమో! నిజమయిన కళాకారుడంటే ఆ మన్మథరావేనయ్యా! అతగాడి ఆడ స్నేహితులు ఉన్నారుగా? ఇంకా విడమరచి చెప్పమంటావా!"

"భలే వారండీ! ఇక్కడ మీ 'ఊహ' తప్పు అని ఖచ్చితంగా చెప్పగలను. ఆ 'సంబంధం' ఉన్నంత మాత్రాన డబ్బు ఇవ్వాలని ఎక్కడ ఉంది చెప్పండి? పైసాకు పదహారు ముళ్లువేసే ఆ శోభేనా మా వాడికి డబ్బు సాయం చేసేది? ఇక రమణి సంగతంటావా చంచల మనస్తత్వం. తను కోరుకున్న రీతిలో సుఖాన్ని వెదుక్కుంటూ వెళ్లేందుకు రవ్వంతయినా జంకెరుగని పరవాల గని. డబ్బు విషయంలో చేయజారవిడుస్తుందని నేను అనుకోను. అబ్బో... ఎంత ధైర్యమో! పెళ్లికాకముందే ఇంత ధైర్యంగా... విచ్చలవిడిగా ప్రవర్తిస్తుందంటే తను ఎంత పెద్ద తప్పు చేస్తున్నదో తెలుసుకోలేకపోతోంది".

"పెళ్లికాక ముందు చేసినా... పెళ్లి అయిన తర్వాత చేసినా... తప్పు పని తప్పుపనే నిరంజన్‌రావ్!."

"మనమంటే మగవాళ్లం! ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది. కాని వారి పరిస్థితి అలా కాదే? నలుగురికి ఇలాంటి విషయాలు తెలిస్తే ఎంత చులకన అయిపోతారు!"

"ఏమన్నారూ! మగవాడు ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందా? అదే తప్పు! తప్పు ఎవరు చేసినా దాని పరిణామాలు అందరికీ ఒకే తీరుగా... ఒకే రీతిగా ఉంటాయి. మగాడు చేసిన ఆ 'పని' తప్పుకానపుడు, అదే పని ఆడది చేస్తే తప్పెలా అవుతుంది? చప్పట్లు ఊరికే రావు! రెండు చేతులు కలిస్తేనే శబ్దం వస్తుంది. అలాగే ఆడ మగ కలిసి చేస్తున్న ఆ పనిలో ఇద్దరికి సమభాగం ఉంది. శూన్యం నుండి ఏదీ సృష్టించబడదు నిరంజన్‌రావ్. క్రియ ద్వారానే ఏదయినా ఉద్భవిస్తోంది. అందుకే ఈ విషయంలో మగాడు గర్వించదగినదిగాని... ఆడది సిగ్గు పడాల్సిందిగాని... ఏమీలేదు. స్త్రీయే భర్తకు అన్యాయం చేస్తున్నదని మనం ఎందుకు అనుకోవాలి? మగవాడు తన భార్యకు అన్యాయం చేస్తున్నాడని ఎందుకు ఆలోచించకూడదు? అలా ఇరు పక్షాల వారు ఆలోచించినపుడు ఇలాంటి తప్పిదాలకు అవకాశమే ఉండదు. ఈ సందర్భంలో 'తప్పు చేయడం' అనేది క్రియ అని మనకు స్పష్టంగా తెలుస్తున్నప్పటికి ఈ 'క్రియ'కు 'కర్త' ఎవరు అని ప్రశ్నించుకుంటే సరైన సమాధానం దొరకదు. ఇపుడే కాదు. ఇంకే నాటికి దొరకదు... ఈ ప్రశ్న... ప్రశ్నగానే మిగిలిపోతుంది".

నిరంజన్‌రావు మనసులో కర్త... కర్మ... క్రియలను గురించి చేసిన విశ్లేషణ లీలగా మెదలసాగింది.

** ** **